# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

శనివారం । 4 । మే । 2024        పేజీలు: 8


## పిఎసిఎస్ మాజీ చైర్మన్ పుట్టా రమేష్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



నడిగూడెం, మే 03, ప్రజా జ్యోతి: నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మాజీ చైర్మన్ బృందావనపురం గ్రామానికి చెందిన పుట్టా రమేష్ కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో బృందావనపురం గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు గోవర్ధన్, పుట్ట చంద్రయ్య కంభంపాటి చైతన్య కంభంపాటి శ్రీనివాస్ మాతంగి మాధవరావు, చందర్రావు తదితరులు పాల్గొన్నారు..

## దేశ సంపదను ఆదాని, అంబానీలకు దోచిపెడుతున్న మోడీ

పార్లమెంట్ ఎన్నికల తర్వాత
బిఆర్ఎస్ నాలుగు ముక్కలవుతుంది
46 జీవోపై వచ్చే అసెంబ్లీలో
కమిటీ వేసి రద్దు చేస్తాం
ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను
లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలి
రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ
మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
ఎమ్మెల్సీగా గెలిపిస్తే రాజకీయాలలో సమూల
మార్పులు తీసుకువస్తా
ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న

2



# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

సాగునీటి పారుదల శాఖ మంత్రి
ఉత్తమ్ కుమార్ రెడ్డి
అభివృద్ధిపై జగదీశ్ రెడ్డి తో చర్చకు
సిద్ధం - నల్గొండ పార్లమెంట్
అభ్యర్థి రఘువీర్ రెడ్డి
ఈ ప్రాంత అభివృద్ధి కాంగ్రెస్
హయాం లోనే జరిగింది
రఘువీర్ ను అత్యధిక మెజార్టీతో
గెలిపించాలి మంత్రి ఉత్తమ్
కేంద్రంలో బిజెపిని గద్దె దించడమే
లక్ష్యం : మాజీ మంత్రి జానారెడ్డి



చింతలపాలెం మే 3 (ప్రజా జ్యోతి) :- పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు డిపాజిట్లు కూడా రావ ని సాగునీటి పారుదల శాఖ మంత్రి నల్లమాదఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. చింతలపాలెం మండలంలోని దొండపాడు గ్రామంలో నల్గొండ పార్లమెంట్ స్థాయి ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం శు క్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి నేత కుందూరు జానారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ మండలంలో కిష్టపట్టి ప్రాంతం అభివృద్ధి చెందిందంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీ యే, కమ్యూనిస్టులతో దోస్తీ చాలా కీలకంగా మారిందని ఈ సందర్భంగా అన్నారు. నాటి నుంచి నేటి వరకు నాతో ఉభయ కమ్యూనిస్టు పార్టీలతో అనుబంధం ఉందని, కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల కలయిక ప్రజాస్వామ్య వాదులు హర్షిస్తు న్నారని అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు.. ఎన్నికల్లో బిఆర్ఎస్, బీజేపీ

..మిగతా 2లో

## పార్లమెంటు ఎన్నికలను సమర్థంగా నిర్వహించాలి

నల్లగొండ కలెక్టర్ హరిచందన
ఎన్నికల సిబ్బంది శిక్షణను తనిఖీ చేసిన నల్లగొండ కలెక్టర్ హరిచందన,అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్



2

## భువనగిరి ఖిలాపై గులాబీ జెండా ఎగరడం ఖాయం



చోటా బాయ్.. బడా
బాయ్‌లు ఇద్దరు ఒక్కటే
రేవంత్ మోడీలు కలిసి ప్రజా
సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారు
రాష్ట్రానికి మోడీతో ఒరిగిందేమీ లేదు
ప్రజల పక్షాన నిలబడింది
ఒక కేసీఆర్ మాత్రమే
భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్
యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
కాంగ్రెస్ వైఫల్యాలను కార్యకర్తలు గడపగడపకు
తీసుకెళ్లి వివరించాలి: మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి

2



## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి...**

పార్టీలకు డిపాజిట్లు దక్కకుండా చేయాలన్నారు. కమ్యూనిస్టులతో తనకు అనుబంధం, ఆత్మీయత మరువలేనిదని, ఇండియా కూటమిలో భాగంగా రఘువీర్ రెడ్డి పోటీ చేయడం హర్షణీయమన్నారు. అనంతరం నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ జిల్లా అభివృద్ధి కాంగ్రెస్ హయాం లోనే జరిగిందని, దీనిపై చర్చకు సిద్ధమని జగదీశ్ రెడ్డి సవాలు కు ప్రతి సవాల్ విసిరారు, చింతలపాలెం మండలం లోనే చూసుకుంటే బీఆర్ఎస్ హయంలో గతం కంటే ఎక్కువగా ఒక్క ఎకరం కూడా సాగునీరు అందించలేకపోయారని, ఉత్తమ్ సహకారంతో ఈ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి పథంలో తీసుకువెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉస్తేల సృజన, సిపిఐ జిల్లా నాయకులు ఉస్తేల నారాయణరెడ్డి, సిపిఎం నాయకులు సుందర మెలేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నంది రెడ్డి ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ సభ్యులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## భువనగిరి ఖిలాపై

### గులాబీ జెండా ఎగరడం ఖాయం

తుంగతుర్తి మే 3 (ప్రజా జ్యోతి) : భువనగిరి ఖిలాపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ గెలుపుకై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన భువనగిరి పార్లమెంట్ సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ కు పెరుగుతున్న ఆదరణతో బీఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ పెరుగుతుందనే దురుద్దేశంతోనే కేసీఆర్ ప్రచారానికి నిషేధం విధించేలా కాంగ్రెస్ పార్టీ కుట్ర చేసిందన్నారు. కెసిఆర్ మొదలుపెట్టిన బస్సు యాత్రతో రేవంత్ రెడ్డికి వణుకుడు మొదలైందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెడతానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రానికి మోడీతో ఒరిగిందేమీ లేదని, చోటా బాయ్, బడా బాయ్ లు ఇద్దరూ ఒక్కటేనని, లోపాకార ఒప్పందంతోనే రెండు పార్టీలు కొన్నిచోట్ల పోటీ చేస్తున్నాయని విమర్శించారు. రేవంత్, మోడీలు కలిసి ప్రజా సమస్యలను పక్క దారి పట్టిస్తున్నారని, బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడింది ఒక్క కేసీఆర్ మాత్రమేనని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కుట్రలు ప్రజలకు అర్థమైపోయిందని, కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఓట్లు దండుకోవడం కోసం అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ ను గెలిపించాలన్నారు. కార్యకర్తలు ఎవరు కూడా అధైర్యపడవద్దని అండగా కేసీఆర్, బీఆర్ఎస్ నాయకత్వం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్, జడ్పీ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య నాయకులు గుండగాని రాములు గౌడ్, మహిళా కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మి,తునికి సాయిలు గౌడ్, దుర్గయ్య, దొంగరి శ్రీనివాస్, వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ సంపదను ఆదాని, అంబానీలకు


# దోచిపెడుతున్న మోడీ

నల్లగొండ మే 03(ప్రజాజ్యోతి): మోడీ ప్రభుత్వం దేశ సంపదనంతా ఆదాని, అంబానీలకు దోచిపెడుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న నామినేషన్ సందర్భంగా శుక్రవారం నల్గొండలోని ఏచూరి గార్డెన్స్ లో జరిగిన సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాసంక్షేమ ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు. ఇచ్చిన 5 గ్యారంటీలలో ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేస్తున్నామని అన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత కెసిఆర్, కేటీఆర్ లు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆ పార్టీ నాలుగు ముక్కలవుతుందని వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ ప్రజల సొమ్మును దోచుకోవడంతో కూతురు కవిత జైలుకెళ్ళిందని, వారు కూడా జైలుకెళ్లక తప్పదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తూ ముందుకు పోతుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ లకు ఒక్క సీటు కూడా రాదని తెలిపారు. పట్టబద్దుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న తనకున్న ఆస్తిని ప్రభుత్వానికి రాసిచ్చి ఎమ్మెల్సీగా పోటీ చేయడం మామూలు విషయం కాదన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో తీన్మార్ మల్లన్నను లక్ష మెజార్టీతో మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని కోరారు. జీవో 46తో నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశంలో ఈ జీవోపై కమిటీ వేసి రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఎమ్మెల్సీగా ఒక్క అవకాశం ఇస్తే రాజకీయా లలో సమూల మార్పులు తీసుకువస్తానని స్పష్టం చేశారు. గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్లతో, అవినీతి సొమ్ముతో గెలుపొందాడని విమర్శించారు.

గెలిచిన తర్వాత చేతకాక నిరుద్యోగులను వంచనకు గురి చేశాడని ధ్వజమెత్తారు. గ్రాడ్యుయేట్లంతా ఈ ఎన్నిక లలో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న తన కుటుంబానికి ఉన్న ఒక కోటి 50 లక్షల రూపాయలను ప్రభుత్వానికి రాసిస్తున్నట్లు ప్రకటించారు. తనకు మద్దతునిస్తున్న రాజకీయ పార్టీలకు, ప్రజా సంఘాలకు, విద్యార్థి సంఘాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పాల్గొని ప్రసంగించగా, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, తిప్పర్తి జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ, ఖమ్మం,వరంగల్ జిల్లాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ట్రస్మా సంఘం నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.





# పార్లమెంటు ఎన్నికలను సమర్థంగా నిర్వహించాలి

నిడమనూరు,మే03(ప్రజాజ్యోతి): పార్లమెంటు ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు నిడమానూరు ఆదర్శపాఠశాలల్లో నాగార్జునసాగర్ అసెంబ్లీ పరిధిలోని ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై సిబ్బందికి శిక్షణ తరగతులను శుక్రవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, జిల్లా అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ %ఇ% అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి 87- నాగార్జునసాగర్ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ లు ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం పిఓ ,ఏపిఓ లకు శిక్షణ తరగతులను ఉద్దేశించి నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో పివో,ఏపివోలు పోలింగ్ కేంద్రాల్లో చేయవలసిన పనులపై సలహాలు ,సూచనలు పాటించాలని కలెక్టర్ దాసరి హరిచందన సూచించారు.అదేవిధంగా ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను కూడా విజిట్ చేశారు.అనంతరం సిబ్బందికి పోలింగ్ నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ సజావుగా జరిగేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల విధుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. విధుల్లో సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈసీ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. పోలింగ్ నిర్వహణలో సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు అందజేశారు.అదేవిధంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించు కోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ జంగాల కృష్ణయ్య. ఆర్ ఐ సునిత, శశికుమార్,రాజిరెడ్డి, సందీప్, అనిల్, తరి రాము, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే మనసులో మాట... బయట పెడతాడంట ఈ పూట..!

**కాంగ్రెస్ లో చేరికలపై ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ తన ఉద్దేశం వెల్లడిస్తారంటూ ప్రచారం...!!**
**నియోజకవర్గ వ్యాప్తంగా ఆసక్తిగా ఎదురు చూస్తున్న క్యాడర్**

మిర్యాలగూడ, మే 03, ( ప్రజా జ్యోతి ): వారంతా నిన్నటి వరకు బిఆర్ఎస్ లో ఉండి.. కాంగ్రెస్ పై నిప్పులు చెరిగిన వారే..... అధికారం ఉంది కదా అని అడుగడుగునా కాంగ్రెస్ కార్యకర్తలను అణగదొక్కిన వారే.... అక్రమ కేసులు బనాయించి జైల్లోకి నెట్టిన వారే... కట్ చేస్తే అనూహ్యంగా ప్రజా తీర్పుతో సీన్ మారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది...ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క సీటు మినహా అన్ని సీట్లలో కాంగ్రెస్ పార్టీ పాగా వేసింది.... మరో 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్ హవా కొనసాగుతుందంటూ వస్తున్న ప్రచారం నేపథ్యంలో... మూడు నెలలు తిరగకుండానే బి ఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేతలు కాంగ్రెస్ పార్టీలోకి జంపు చేస్తున్నారు..... స్థానిక నాయకులకు సమాచారం ఇవ్వకుండానే.... తమకున్న పాత పరిచయాలతో నేరుగా హైదరాబాదులో అధిష్టానం చెంత కండువాలు మార్చుకుంటున్నారు... వారి రాకను కరుడుకట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు జీర్ణించుకోలేక బాహాటంగానే వ్యతిరేఖత వ్యక్తం చేస్తున్నారు.... ఇప్పటివరకు తన అభిప్రాయాన్ని నేరుగా చెప్పని స్థానిక ఎమ్మెల్యే (బత్తుల లక్ష్మారెడ్డి)బి ఎల్ ఆర్ తన పుట్టినరోజు అయిన శనివారం నాడు చేరికలపై తన మనసులో మాట బయటపెడతారంటూ కాంగ్రెస్ శ్రేణుల్లో భారీ ఎత్తున ప్రచారం జరుగుతుంది. ఆ నిర్ణయం చేరికలకు అనుకూలంగా ఉంటుందా...? వ్యతిరేకంగా ఉంటుందా...? అనే విషయంపై నియోజకవర్గ వ్యాప్తంగా సర్వత్ర ఆసక్తి నెలకొని చర్చనీయాంశంగా మారింది. మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకు కలిగి ఉన్న ప్రాంతం. ప్రత్యేక తెలంగాణ ఏర్పడి కెసిఆర్ ప్రభంజనం రాష్ట్రమంతా ఉన్నప్పటికీ 2014 ఎన్నికల్లో జానారెడ్డి అనుచరుడుగా ఉన్న నల్లమోతు భాస్కరరావు కాంగ్రెస్ పార్టీ నుండి విజయకేతనం ఎగురవేశారు. కానీ కొద్ది కాలంలోనే ఆయన అప్పటి అధికార బి ఆర్ ఎస్ లో చేరారు. పోతూ పోతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ అగ్ర నాయకులుగా ఉన్న వారందరినీ తన వెంట తీసుకెళ్లిపోయారు. దీంతో కాంగ్రెస్ పూర్తిగా డీలా పడిపోయింది. తర్వాత జరిగిన ఎన్నికల్లో సైతం తిరిగి రెండోసారి భాస్కరరావు ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో అక్కడక్కడ ఉన్న నాయకులు కూడా బి ఆర్ఎస్ లోకి మారిపోయారు.దీంతో కాంగ్రెస్ పార్టీని నడిపించే సరైన నాయకుడు లేక చుక్కాని లేని నావలా పార్టీ దిక్కుతోచని స్థితిలో ఉన్న సమయంలో సామాజిక సేవలతో ప్రజాధరణ పొందిన బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ ) కార్యకర్తలకు అండగా నిలబడ్డాడు.పార్టీలో నూతనోత్తేజం నింపాడు. ఆయనప్రభావాన్ని అనగదొక్కేందుకు అనేకమంది ప్రయత్నాలు చేసినప్పటికీ ఆయన కోసం కార్యకర్తలు గట్టిగా నిలబడ్డారు. అక్రమ కేసులు బనాయించినా, లాఠీలతో కుళ్ళబొడిచినా బిఎల్ఆర్ ను ఎమ్మెల్యే చేస్తామంటూ శక్తి వంచన లేకుండా కష్టపడ్డారు.అంతకంతకు జనాలలో మరింత క్రేజీ పెరుగుతూ వచ్చింది. అనుకున్నట్లుగానే 2023 ఎన్నికల్లో బిఎల్ఆర్ అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభంజనం బాగా వీచి అధికారంలోకి వచ్చింది. మూడు నెలలు తిరగకుండానే బి ఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లోకి వలస బాట పట్టారు.స్థానిక ఎమ్మెల్యేకి,డిసిసి అధ్యక్షుడికి చేరికపై ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే తమకున్న పాత పరిచయాలతో నేరుగా హైదరాబాద్ వెళ్లి అగ్రనేతల సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు. అడవిదేవులపల్లి మండలానికి చెందిన సీనియర్ నాయకుడు కూరాకుల చిన్నరామయ్య పార్టీ చేరికల కమిటీ అధ్యక్షుడు జగ్గారెడ్డి సమక్షంలో హైదరాబాదులో పార్టీలో చేరారు. మిర్యాలగూడ పట్టణ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు, సింగిల్ విండో చైర్మన్ బిఆర్ఎస్ కు రాజీనామా చేసి బేషరతుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామంటూ ప్రకటనలు ఇచ్చారు. మరోవైపు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, తన వర్గం నాయకులు 13 మంది కౌన్సిలర్లు, వార్డ్ ఇన్చార్జిలు, మాజీ మున్సిపల్ చైర్మన్ తో కలిసి నేరుగా హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. పైగా తామంతా కాంగ్రెస్ కుటుంబ సభ్యుల మేనని, తమ రాజకీయ గురువు జానారెడ్డి రుణం తీర్చుకోవడానికే చేరామంటూ మీడియా వేదికలుగా ప్రచారం చేస్తున్నారు.ఇంతకాలం అప్పటి అధికార పార్టీలో ఉండి, తమపై అనేక దౌర్జన్యాలు చేసి, అక్రమ కేసులు పెట్టి హింసించి నేడు తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వస్తామంటే తాము సహించబోమంటూ కాంగ్రెస్ కార్యకర్తలు,సీనియర్ నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున%శా



## రైతుల సంక్షేమమే సహకార సంఘం లక్ష్యం

**కోదాడ పిఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి**

కోదాడ టౌన్ మే 3 (ప్రజా జ్యోతి): రైతుల సంక్షేమమే సహకార సంఘాల లక్ష్యమని కోదాడ కోపరేటివ్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పిఎసిఎస్ కార్యాలయంలో పంట రుణం తీసుకొని జెపిఎపి భీమ పాలసీ తీసుకున్న తొగ్రరాయి కి చెందిన వట్టికూటి శ్రీను ప్రమాదవశాత్తు మృతి చెందగా ఆయన కుటుంబానికి మంజూరైన లక్ష రూపాయల బీమా చెక్కును మృతుడి భార్య నామిని ఉపేంద్ర కు అందజేసి మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం సొసైటీ అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ బీమా సౌకర్యం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బూడిగ%శీ% నరేష్ డైరెక్టర్ ప్రభాకర్ రావు, జాబిశెట్టి చంద్రమౌళి , సీఈఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నలగొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి కోదాడలో ముమ్మర ప్రచారం

**మార్నింగ్ వాకర్స్‌తో ముమ్మర ప్రచారం**
**టీ స్టాల్ వద్ద టీ కాస్తూ ఎంపీ అభ్యర్థి రఘు వీర్**
**కోదాడ ఎమ్మెల్యే పద్మావతి వినూత్న ప్రచారం**



కోదాడ టౌన్ మే 3 (ప్రజా జ్యోతి) : నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి లు శుక్రవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ ను కలిసి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దేశ అభివృద్ధికి,సమైక్యతకు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు.పట్టణం లోని పలు దుకాణాలు, టీ స్టాళ్ల వద్ద టీ కాచుతూ వినూత్న ప్రచారం నిర్వహించారు.కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డి అన్నారు.పట్టణంలో మార్నింగ్ వాకర్స్,చిరు వ్యాపారుల వద్ద పార్లమెంట్ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని పట్టణ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు.బిజెపి ప్రభుత్వం మతాన్ని అడ్డుపెట్టుకొని విధ్వంసాలు సృష్టిస్తుందని ఆరోపించారు.పదేళ్లుగా ప్రచారానికి పరిమితమైన బిజెపి ఎన్నికల్లో హడావిడి చేస్తుందని పేర్కొన్నారు.పదేండ్లుగా బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగులకు ఏలాంటి ఉపాధి కల్పించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే నల్గొండ జిల్లాలోని సమస్యలను తన సమస్యలుగా మన అందరి గొంతుకై పార్లమెంటులో వినిపిస్తాడు అని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. మార్నింగ్ వాకర్స్ కి సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.త్వరలోనే కోదాడ పట్టణాన్ని సుందరికారణగా మారుస్తామని ఎమ్మెల్యే హామీఇచ్చారు.



## ఘనంగా కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు

కోదాడ రూరల్ మే 3 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన కంఠమహేశ్వర స్వామి సురమాంబదేవి కల్యాణ మహోత్స వేడుకులను ఆ కులస్తులు వైభవంగా నిర్వహించుకుంటున్నారు. మొదటి రోజైన శుక్రవారం దేవాతమూర్తులకు అభిషేకం, జలబిందెలు, పంచామృత స్నానం. నైవేద్యం వంటి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో మహిళలు, యువతులు జలబిందెలతో నృత్యాలు చేస్తు ఆలయం వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శనివారం స్వామి వారి కల్యాణం. ఆదివారం మొకు ముస్తాదులతో పలు పూజలు నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంపెట రవిగౌడ్, కులపెద్ద సంపెట రామయ్య, సంపెట ఉపేందర్, సంపెట సీతయ్య, వేముల వీరబాబు, ఎర్రగాని చందర్రావు, పంతంగి సత్యం, బండారు విజయ్, అనంతు, సత్యం గౌడ కుల కులస్తులు ఉన్నారు.

## కాంగ్రెస్ ది గ్యారెంటీల పాలన కాదు – గారడీల పాలన

**ప్రభుత్వంపై మాజీమంత్రి జగదీష్ రెడ్డి విమర్శ**

పెన్ పహాడ్ ప్రతినిధి మే 3(ప్రజా జ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో ప్రతీకార పాలన సాగిస్తున్నారని మాజీ మంత్రి సూర్యాపేట స్థానిక శాసనసభ్యులు గుంత కండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. బారాస నల్లగొండ లోక్ సభ నియోజకవర్గ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపుకై ధూపహాడ్ గ్రామములో ఇంటింటి ప్రచారం లో భాగంగా శుక్రవారం ముఖ్యఅతిథిగా సూర్యాపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీష్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. వందరోజుల అబద్ధాల కాంగ్రెస్ ప్రభుత్వానికి 10 ఏళ్ల నిజాయితీ పాలన అందించిన బారాస ల మధ్య పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్నాయి అన్నారు. రాష్ట్రంలో కరువుతో పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ గ్యారంటీల ప్రభుత్వం కాదని, గారడీల ప్రభుత్వమని, మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాల పేరుతో గత ప్రభుత్వాన్ని బదనాం చేసి కుట్రలు చేస్తుంది తప్ప ప్రజల సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. కేంద్రంలో మూడవసారి భాజపా అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దుచేసి మనస్మృతి ఆధారంగా హిందుత్వా రాజ్యాంగాన్ని అమలు చేస్తుందన్నారు. రాజ్యాంగం రద్దయితే హక్కులు కోల్పోతామని వాటిని రక్షించుకునేందుకు పార్లమెంటు ఎన్నికల్లో బారాస ను గెలిపించుకోవాలన్నారు. బారాస ప్రభుత్వం ఉన్నప్పుడు పెన్ పహాడ్ మండలంలో ప్రతి మారుమూల గ్రామాలకు తాగునీరు సాగునీరు అందించామని నేటి పాలకులు తాగు నీరు సాగునీరు అందించక పొలాలు ఎండిపోయి గ్రామాలలో తాగునీటి కొరత ఏర్పడి ప్రజలు నానా అవస్థ పడుతున్నారని ఆయన దూయబెట్టారు. 13వ తారీఖున పార్లమెంటు ఎన్నికల్లో కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని ప్రజల కు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్లమెంటు ఎన్నికల సమన్వయకర్త ఇస్లావత్తు రామచంద్రనాయక్, ఎంపీపీ నెమ్మాది బిక్షం, సూర్యాపేట జిల్లా తెలంగాణ వికాస్ సమితి అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు, బారాస మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్, పిఏసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, తూముల ఇంద్రసేనారావు, పొదిలా నాగార్జున, దొంగరి భద్రయ్య, మల్లేపల్లి రామయ్య, ఎరకలి సైదయ్య, దొంగరి నాగయ్య, మాజీ సర్పంచులు గుగ్గిళ్ళ సోమయ్య, తురక భద్రయ్య, ఎగ్గడి మురళి, మనోహర్, దాసరి శ్రీనివాస్, ఒగ్గు గోపి, దాచేపల్లి సుధాకర్, నల్లపు శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు జడ వీరయ్య, ఎరుకలి శేఖర్ ,కత్తి ఉపేందర్, మాతంగి అరవిందు, గుగ్గిళ్ళ ప్రేమ్ కుమార్ ,హుస్సేన్, వీరభద్రం, వెంకన్న, సుధాకర్ , సైదులు, లింగయ్య, వీరయ్య, గుంజ గోవిందరావు, సోషల్ మీడియా రవి యాదవ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఆడిట్ అభ్యంతరాలపై 4రోజుల్లో సరైన ఆధారాలు చూపకపోతే సొమ్ము రికవరీ చేస్తాం

**డి ఆర్ డి ఓ జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాలరావు**

మిర్యాలగూడ, మే 03, ( ప్రజా జ్యోతి ): మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై నిర్వహించిన సోషల్ ఆడిట్ లో బయటపడిన అవకతవకలు, అభ్యంతరాలపై నాలుగు రోజుల్లో సరైన ఆధారాలు చూపకపోతే సొమ్ము రికవరీ చేయడంతో పాటు చర్యలు చేపడతామని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ విజిలెన్స్ అధికారి వేణుగోపాలరావు హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలో 2018-19 నుండి 2023-24 వరకు చేపట్టిన ఉపాధి హామీ పనులపై నిర్వహించిన సోషల్ ఆడిట్ లో ఆడిట్ అధికారులు తెలిపిన అభ్యంతరాలు, అవకతవకల పై పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపీవో లు మూడు లేదా నాలుగు రోజులలో తగిన ఆధారాలతో సమాధానములు సమర్పించాలని తెలియజేశారు. లేని యెడల ఫైనాన్షియల్ ఇన్వాల్వ్ మెంట్ ఉన్న చోట రికవరీ చేపట్టి తగిన చర్యలు చేబడుతామని అన్నారు .ఈ కార్యక్రమంలో మేనేజర్ గౌతమి, టెక్నికల్ అసిస్టెంట్ వింధ్యారాణి ఎంపిడిఓ శేషగిరి శర్మ, ఎంపిఓ పద్మ, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు పాల్గొన్నారు.

## రఘువీర్ రెడ్డికి లక్ష మెజార్టీ రావాలంటూ ఇంటింటి ప్రచారం



మిర్యాలగూడ, మే 03, ( ప్రజా జ్యోతి ): నల్గొండ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని నియోజకవర్గంలో లక్ష్యం మెజారిటీతో గెలిపించాలంటూ శుక్రవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి,వార్డు కౌన్సిలర్ లావూరి రవి నాయక్ ల ఆధ్వర్యంలో 17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ ని ఏ విధంగానైతే అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నామో రఘువీర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. స్థానికంగా ఎమ్మెల్యే,ఎంపీ ఇద్దరు కాంగ్రెస్ పార్టీ వారు అయితే అన్ని సమస్యలు పరిష్కారమైతవని, నియోజకవర్గానికి అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేపట్టవచ్చని కావున ప్రతి ఒక్కరూ సహకరించి రఘువీర్ రెడ్డి కి అత్యధిక మెజార్టీ తీసుకురావాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు, బీసీ సంఘం టౌన్ యూత్ ప్రెసిడెంట్ గడగోజు అశోక్ , కేతావత్ జవహర్ నాయక్, గుడిపాటి కృష్ణ, దేవులపల్లి వంశీ చారి, లచ్చి రెడ్డి , భీమేష్, నరేందర్, కార్యకర్తలు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**బర్రె జహంగీర్**

**చామల గెలుపు కోసం ప్రతి ముస్లిం మైనార్టీ సోదరులు కృషి చేయాలి**





భువనగిరి,మే 3 (ప్రజాజ్యోతి): ముస్లిం మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్య మవుతుందని ,అందుకు ప్రతి ముస్లిం మైనార్టీలు రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని బర్రె జహంగీర్ అన్నారు.శుక్రవారం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని (జామ్ మజీద్,షియా మజీద్ ) లలో ముస్లిం మైనార్టీలు ప్రార్థన చేస్తున్నా,సమయంలో స్థానిక కాంగ్రెస్,పార్టీ నాయకులతో కలిసి ఓటు అభ్యార్థించారు.

ఈ సందర్భంగా బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ,గతంలో డాక్టర్ వైఎస్సార్, రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 4%రిజెర్వేషన్లు ఇవ్వడం ద్వారా మన పేద ముస్లింలు ఎంతోమంది డాక్టర్లు, ఇంజనీర్లు,అయ్యారని గుర్తు చేసారు.కెసిఆర్ బీఆర్ఎస్ ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి తొమ్మిదేళ్లు ముస్లిం మైనార్టీలకు,ఇచ్చిన హామీని నెరవేర్చలేదని,బీజేపీ సైతం ముస్లిం మైనార్టీలకు తీవ్ర అన్యాయం చేస్తు దేశంలో 370 ఆర్టికల్,సీ ఏ ఏ,ఎన్ ఆర్ సి కోడ్ లు అమలు చేస్తూ రాజ్యాంగం రద్దు చేయాలనే కుట్ర చేస్తూ,ముస్లీం సోదరులకు ఎలాంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించలేదని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లిం సోదరులకు అనేక సంక్షేమ,ఫలాలు అందాయని గుర్తు చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి ముస్లిం మైనార్టీ సోదరులు అండగా నిలిచి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈకార్యక్రముంలో ఎండి జలీల్,ఎండిఇఫ్తేఖార్ ఎండి,ముబాశేర్, ఉడత రమేష్,ఎండి బషీర్ తదితరులు పాల్గొన్నారు

## పార్లమెంట్ ఎన్నికలవేళ టిఆర్ఎస్‌కు భారీ షాక్

**టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన మహిళ అధ్యక్షురాలు ఎలక కవిత.**

**మాధవరం గ్రామ సర్పంచ్ నంద్యాల విజయలక్ష్మి శ్యాంసుందర్ రెడ్డి తో సహా ముగ్గురు వార్డు మెంబర్లు, 60 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక.**

**కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లకు ఆకర్షితులై కాంగ్రెస్లో చేరుతున్నట్లు తెలిపిన సర్పంచ్.**

**ఎంపీగా రఘువీరారెడ్డి గెలుపుకు అన్ని రకాలుగా కృషి చేస్తాం.**



మునగాల మే 3 (ప్రజా జ్యోతి): మునగాల మండలం మాధవరం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు, మాధవరం గ్రామ సర్పంచ్ నంద్యాల విజయలక్ష్మి శ్యాంసుందర్ రెడ్డి లు కాంగ్రెస్ పార్టీ యొక్క 6 గ్యారెంటీలకుఆకర్షితులై మునగాల మండల కేంద్రంలో గురువారం జరిగిన పార్లమెంట్ అభ్యర్థి రఘువీరారెడ్డి ప్రచార కార్యక్రమంలో ఉత్తంకుమార్ రెడ్డి ఉత్తమ పద్మావతి ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితోపాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు గుర్రం లింగారెడ్డి, కుంభం బిక్షం, కాటేపల్లి లింగయ్య (పార్టీ కార్యదర్శి), తాళ్లూరి ఎల్లయ్య, వార్డు మెంబర్లు 60 కుటుంబాలు పార్టీలో చేరడం జరిగింది. అదేవిధంగా నంద్యాల అప్పిరెడ్డి నంద్యాల వెంకటరెడ్డి నంద్యాల మధుకర్ రెడ్డి నంద్యాల సుధాకర్ రెడ్డి నంద్యాల సూరారెడ్డి నల్లగొండ సాలయ్య మరియు ఇతర కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

## సబ్ కోర్టుకు కావాల్సిన కనీస సదుపాయాలు కల్పించాలి



కోదాడ టౌన్ మే 3 ( ప్రజా జ్యోతి): మంజూరైన నూతన కోర్టు భవన నిర్మాణ పనులు, పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణం పనులు సబ్ కోర్టు కు కావాల్సిన కనీస సదుపాయాలు కల్పించాలని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి శుక్రవారం సూర్యాపేట జిల్లా కోర్టులో జిల్లా జడ్జి గోవర్ధన్ రెడ్డి అదనపు జడ్జి శ్యామ శ్రీ లకు శుక్రవారం విజ్ఞప్తి చేశారు. అదనపు కోర్టులు రావడంతో కక్షిదారులకు మెరుగైన సేవలు అందుతున్నాయని తెలిపారు. సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, సరికొండ హనుమంత రాజు, కోడూరి వెంకటేశ్వరరావు, మంద వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## టెక్నో ఫెస్టులు నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి

**ప్రొఫెసర్ సురేష్ కుమార్**

**సాంకేతిక నైపుణ్యాల పెంపు కు టెక్నో ఫెస్టులు...ప్రిన్సిపల్ గాంధీ**

**కోదాడ కిట్స్ 2కె24 కు భారీ స్పందన**

**కిట్స్ టెక్నో ఫెస్టివల్ లో అలరించిన సంస్కృతి కార్యక్రమాలు**





కోదాడ టౌన్ మే 3 ( ప్రజా జ్యోతి): టెక్నో ఫెస్టులు నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని జేఎన్టీయూ జగిత్యాల ప్రొఫెసర్ సురేష్ కుమార్ అన్నారు. కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో శుక్రవారం నిర్వహించిన టెక్నో ఫెస్ట్ లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజలన చేసి టెక్నో ఫెస్ట్ ప్రారంభించి మాట్లాడారు. ఫెస్ట్ లో భాగస్వాములైన విద్యార్థుల ప్రతిభాపాటవాలు పెంపొందుతాయన్నారు. విద్యార్థుల శక్తి సామర్థ్యాలు పెరుగుతాయన్నారు. విద్యార్థులు పరిశోధనాత్మక రంగాల వైపు దృష్టి సారించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ గాంధీ మాట్లాడుతూ నేడు కృత్రిమ మేధ, బిగ్ డేటా ఆటోమేషన్ వంటి అంశాలు నేటి సాంకేతి కత ను ప్రభావితం చేస్తున్నాయని విద్యార్థులు వీటిపై నైపుణ్యతను పెంచుకోవాలన్నారు. కళాశాల అకాడమిక్ అడ్వాయిజర్ పోతూగంటి నాగేశ్వరరావు, అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ సిహెచ్. నాగార్జున్ రావు లు మాట్లాడుతూ. కళాశాల యాజమాన్యం విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని అన్నారు. ఉభయ రాష్ట్రాల పరిధిలో టెక్నో ఫస్టు కోదాడలో నిర్వహించడం కిట్స్ కళాకారులకు గర్వకారణం అన్నారు. కాగా కళాశాలలో నిర్వహించిన ఫెస్ట్ కు ఉభయ రాష్ట్రాల నుండి వివిధ కళాశాలకు చెందిన విద్యార్థినిలు భారీగా హాజరయ్యారు. వెస్ట్ లో పేపర్ పోస్టర్ ప్రజెంటేషన్ ప్రాజెక్టు ఎక్స్ పో టెక్నికల్ క్విజ్ పోటీల్లో విద్యార్థినులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినుల ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏవ

# ఎన్ఎస్‌యుఐ భువనగిరి పట్టణ కమిటీని ఎన్నుకున్న అధ్యక్షులు షరీఫ్ ఫారూఖీ

భువనగిరి,మే 3 (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణంలోని గెస్ట్ హౌస్ లో,భువనగిరి పట్టణ ఎన్ఎస్ యు ఐ,నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు మంగప్రవీన్ఆధ్వర్యంలో, ఎన్నుకున్న పట్టణ అధ్యక్షులు షరీఫ్ ఫారూఖీ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్,కార్తీక్ జే,వరుణ్,ప్రధాన కార్యదర్శిగా సాయి కౌశిక్,ఎండీ అమీన్ ఆశీర్,ఎండీ అఫ్రోజ్,సెక్రెటరీ గాఎండీ,ఆబెద్,ఎండీ ఇబ్రహీం అలీ హసన్,ఎండీ సద్దాం కౌశిక్, సందీప్,షేఖ్ అబ్దుల్ హాసన్ ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లా డుతూ ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగాన్ని బలోపేతం చేయాలనీ ఎప్పటికప్పుడు విద్యార్థుల సమస్యలపై ముందుండి పోరాడాలని అన్నారు.అదే విధంగా పార్లమెంట్ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి ని ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను భారీ మెజారిటీ తో గెలిపించ డానికి కృషి చేయాలనీ కోరారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు



మాట్లాడుతూ మా పై నమ్మకం తో మమ్మల్ని ఎన్ ఎస్ యు ఐ,విద్యార్థి విభాగం లో స్థానం కల్పించిన వారందరికీ పేరు పేరున ధన్యవాదములు తెలిపారు.అలాగే ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించ డానికి గడప గడప కు వెళ్లి ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.



# పేదల బతుకులు మారాలంటే కాంగ్రెస్ రావాలి

నార్కట్ పల్లి మే3( ప్రజా జ్యోతి) దేశంలో ప్రజల బతుకులు మారాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని షేరు బావి గూడెం గ్రామంలో ఉపాధి హామీ కూలీలను ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, బత్తుల జలంధర్ రెడ్డి, మర్రి నరేందర్, పులి పెల్లి నర్సిరెడ్డి, అలుగుబెల్లి కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, దీప అంజిరెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎర్లీ బర్డ్ పథకం కింద మున్సిపాలిటీకి 2.51కోట్ల ఆస్తిపన్ను వసూలు

**కమిషనర్ ఎండి యూసుఫ్**



మిర్యాలగూడ, మే 03,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఎర్లీ బర్డ్ పథకం కింద 2,51,87,000 రూపాయల ఆస్తి పన్ను వసూలైనట్టు మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ శుక్రవారం విలేఖరులకు తెలిపారు. ఎర్లీ బర్డ్ పథకం లో భాగంగా ఆస్తిపన్ను ముందుగా చెల్లిస్తే వడ్డీ రాయితీ ఉందని విస్తృత ప్రచారం చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఎర్లీ బర్డ్ గురించి ప్రచార ఫ్లెక్సీలు కూడ ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఈ ఏడాది ఆస్తి పన్ను డిమాండ్ రూ.8,77,90,000లు కాగా ఇందులో 25శాతం వరకు ఎర్లీ బర్డ్ పథకం ద్వారా వచ్చిందాన్నారు.ఇందులో 21,625 ఇళ్ల నుండి రూ.3,43,53,000లు ,2137 గృహేతర భవనాలు నుండి రూ.3.10కోట్లు ,మిశ్రమ భవనాలు 1592 నుండిరూ.1,93,99,000లు ,155 కేంద్ర ప్రభుత్వ భవనాల నుండి రూ.23.68 లక్షలు ,390 రాష్ట్ర ప్రభుత్వ భవనాల నుండి రూ.26.66లక్షలు,రూ.26.66లక్షలు, జనరల్ వసూళ్లు రూ.10.64లక్షలు వసూలు చేయాల్సి ఉందని తెలిపారు. ఆస్తిపన్ను మొండి బకాయిదారులపై దృష్టి సారిస్తామని ఆయన అన్నారు. ఆయన వెంట రెవిన్యూ ఆఫీసర్ టీ. కళ్యాణి, ఆర్ఐలు రవి, రాకేష్ లున్నారు.

# ట్రాక్టర్ పైనుంచి కింద పడి వ్యక్తి మృతి

మిర్యాలగూడ, మే 03, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండలం కొత్తగూడెం శివారులో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ పై నుండి పడి రమావత్ గోవర్ధన్ (42) మృతి చెందిన సంఘటన జరిగింది. కే.నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం దామరచర్ల మండలం బండావత్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని గేరితండా ఆవాసానికి చెందిన మృతుడు వ్యవసాయ పనుల నిమిత్తం మిర్యాలగూడ మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి వెళ్లి తిరిగి తెల్లవారుజామున సొంత గ్రామానికి వెళుతుండగా కొత్తగూడెం శివారు ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో ట్రాక్టర్ కి ఎదురుగా గేదె రావడంతో దానిని ఢీ కొట్టడం తో ట్రాక్టర్ కుదుపునకు గురై ట్రాక్టర్ పైనుంచి కింద పడటంతో తీవ్ర గాయాల పాలయ్యి అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని. భార్య సాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అమ్మ-నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**జిల్లా రైస్ మిల్లర్స్ గౌరవ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి**



నిడమనూరం, మే03 (ప్రజాజ్యోతి): వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ గౌరవాధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి అన్నారు. శుక్రవారం నిడమనూరు మండలం బంకాపురం గ్రామంలో అమ్మ –నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ సమాజంలో సామాజిక బాధ్యతగా ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి పనులు చేసేందుకు కృషి చేయాలి సూచించారు.అదేవిధంగా ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ మాట్లాడుతూ రెండు నెలల పాటు గ్రామ ప్రజలకు,ఉపాధి హామీ కూలీలకు ప్రతిరోజు మజ్జిగ,మంచినీరు మా ఫౌండేషన్ ద్వారా అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ రాయపాటి పేరయ్య, మాజీ డైరెక్టర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ గుండం రాజు వెంకటేశ్వరరావు,ఎంపీటీసీ చింతమల ప్రమీల వెంకన్న, గుండా లింగయ్య, కుక్కడపు రమేష్, ఫౌండేషన్ సభ్యులు బండారు రామయ్య, చిన్న సైదయ్య ,చిన్న సత్యనారాయణ ,మల్లికార్జున్, శ్రీనివాస రావు,నరసింహ, బొంగరాల శ్రీనివాస్, బొల్లంపల్లి రాంబాబు,ఆడెపు కుమార్, ఉన్న%శీ% సురేశ్వరరావు,కొమ్ము ఏసుబు, బూడిద రవి, కృష్ణ, శీను, మధు, కోటి, నాగేందర్,ఈశ్వర్,అశోక్, బండారు నరేష్ ,బోర్రయ్య, బండి శ్రీనివాసరావు, అడబాల వెంకటేశ్వర్లు, మూర్తి, గంగరాజు, కోటేష్, నందు, నాగరాజు, రత్నాజీ, సత్తిబాబు, రాంబాబు, నాగయ్య, వినయ్ ,కృష్ణ ,తదితరులు, పాల్గొన్నారు.



# పత్రికా స్వేచ్ఛకు భంగం కల్పించవద్దు

**మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మణ్**



నాగారం మే 03 ప్రజా జ్యోతి: ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్నపోతుల లక్ష్మణ్. ఈ సందర్భంగా శుక్రవారం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్న మండల కేంద్రంలో కానీ గ్రామాలల్లో కానీ జరుగుతున్న అభివృద్ధి పనులను, అభివృద్ధినీ విస్మరించుటను, ప్రజల స్వేచ్ఛ భావనను అధికారిక అనాధికారిక కార్యక్రమాలను, గ్రామాల అభివృద్ధిని కాంక్షిస్తూ పనిచేయు పలు స్వచ్ఛంద సంస్థల, యువజన సంఘాల కార్యక్రమాలను పలు రాజకీయ పార్టీల భావనను ప్రభుత్వయెక్క బాధ్యతలను గౌరవంగా గుర్తు చేస్తూ ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా సమాజహితం కోసం పనిచేస్తున్న పత్రిక స్వేచ్ఛకు ప్రతి పౌరుడు సహకరించాలి తప్ప పత్రికా స్వేచ్ఛకు భంగం కల్పించవద్దని ప్రతి పౌరుడికి విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సమాజ హితం కోసం పనిచేస్తున్నది జర్నలిజం అని అన్నారు. నిఖస్సిగా నిజాయితీగా ఉన్నది ఉన్నట్లుగా అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్యల వారధిగా ఉంటూ ప్రజా శ్రేయస్సు కోరడమే జర్నలిజం నైజం అని తెలిపారు. కావున మండల పరిధిలో ఉన్నటువంటి ప్రతి పౌరుడు పత్రిక విలేకరులకు తనవంతుగా సహాయపడాలని కోరారు.

# సబ్ కోర్టుకు కావాల్సిన కనీస సదుపాయాలు కల్పించాలి



కోదాడ టౌన్ మే 3 ( ప్రజా జ్యోతి): మంజూరైన నూతన కోర్టు భవన నిర్మాణ పనులు, పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణం పనులు సబ్ కోర్టు కు కావాల్సిన కనీస సదుపాయాలు కల్పించాలని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి శుక్రవారం సూర్యాపేట జిల్లా కోర్టులో జిల్లా జడ్జి గోవర్ధన్ రెడ్డి అదనపు జడ్జి శ్యామ శ్రీ లకు శుక్రవారం విజ్ఞప్తి చేశారు. అదనపు కోర్టులు రావడంతో కక్షిదారులకు మెరుగైన సేవలు అందుతున్నాయని తెలిపారు. సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, సరికొండ హనుమంత రాజు, కోడూరి వెంకటేశ్వరరావు, మంద వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

మునగాల మే 3 (ప్రజా జ్యోతి): మునగాల మండలం బరకతి గూడెం లో యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేసినట్టు యశోద ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల రుక్మా రావు తెలిపారు.



## మతిస్థిమితం లేని వ్యక్తికి సపర్యలు





మునగాల, మే 3(ప్రజా జ్యోతి): మతిస్థిమితం లేని వ్యక్తిని మునగాల గ్రామంలోని కొంతమంది వ్యక్తులు చేరదీసి సపర్యలు చేసి మానవత్వం చాటుకున్నారు. మునగాల మండల కేంద్రంలో మతిస్థితిమితం సరిగా లేని వ్యక్తి గత కొంత కాలంగా బిక్షాటన చేస్తూ తిరుగుతున్నాడు. ఏదో ఒక దుకాణం ఎదుట సేదతీరుతూ వస్తున్నాడు. చిరిగిన బట్టలు, పెరిగిన జుట్టుతో తిరుగుతున్న ఆ వ్యక్తిని మునగాల మండల కేంద్రంలోని సీ.హెచ్ ముత్తయ్య, వల్లోజు నాగరాజులు గమనించి, అతడికి జుట్టు కత్తిరించి, స్నానం చేయించి కొత్త బట్టలు తొడిగారు. ఆ తర్వాత కడుపునిండా భోజనం పెట్టారు. అతడి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయగా అతను మాట్లాడిన బాష అర్థం కాలేదని ముత్తయ్య తెలిపారు. మతిస్థిమితంలేని అనాథ వ్యక్తిని సూర్యాపేట జిల్లా కేంద్రం యొక్క శివారులోని ఓ అనాథ వృద్ధాశ్రమంలో మునగాల పోలీసులు కార్ డ్రైవర్ ఈశ్వర్, హొంగార్డు శ్రీనివాస్ ల సహాయంతో ఆ వ్యక్తిని చేర్పించినట్లు ముత్తయ్య, నాగరాజులు తెలిపారు.




## కొయ్యలగూడెం లో.. గడప గడపకు కాంగ్రెస్

చౌటుప్పల్ మే 3 ( ప్రజా జ్యోతి ) :కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆరు గ్యారెంటీ కార్డులతో గడప గడపకు తిరుగుతూ కొయ్యలగూడెం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్ర గుంట వెంకటేష్ ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృతంగా ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.

అంతకు ముందు చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ను కాంక్షిస్తూ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎర్రగుంట వెంకటేష్, మాచర్ల సంతోష్ లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం మని తెలసింది మెజారిటీయే అన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలించాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రగుంట వెంకటేష్, బూత్ కన్వీనర్లు సూర్కంటి మోహన్ రెడ్డి, మాచర్ల సంతోష్ కుమార్, కో కన్వీనర్ గడ్డం అశోక్, ఎంపీటీసీ జెల్లా ఈశ్వరమ్మ వెంకటేష్, కొలను మధుసూదన్,గుర్రం మోహన్ రెడ్డి, పొట్టబత్తిని వాసుదేవ్,ఎర్రగుంట సర్వయ్య, ఏళ్ల మురళి, పొట్టబత్తిని పురుషోత్తం, ఎర్రగుంట శంకర్ ఇప్ప పుండరీకం తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిని ఓడించాలి

**సమావేశంలో మాట్లాడుతున్న మందారి డేవిడ్ కుమార్**





ఆలేరు, ఏప్రిల్ 03, (ప్రజాజ్యోతి): కేంద్రంలో అధికారంలో ఉన్న ఆర్ఎస్ఎస్ బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రమాదకరమైన ఫాసిస్టు విధానాలను అడ్డుకోవాలంటే పార్లమెంటు ఎన్నికలలో బిజెపి దాని భాగస్వామ్య విషయాలను ఓడించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర నాయకుడు మందారి డేవిడ్ కుమార్, ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచకొండ జనార్దన్ లు ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆలేర్ పట్టణంలో న్యూ డెమోక్రసీ కార్యాలయం పార్టీ జిల్లా నాయకుడు సాధన శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత విప్లవ ఉద్యమంలో, జిల్లా ఉద్యమంలో అసలు బాచిన అగ్ర వీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించిన అనంతరం వారు మాట్లాడుతూ సిబిఐ, ఈడి, ఐటీ తదితర రాజ్యాంగ సంస్థలను పూర్తిగా బిజెపి అనుబంధ సంస్థలుగా మార్చుకొని తమ చెప్పు చేతుల్లో ఉంచుకుంటూ బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను దేశ దేశ వినాశకరమైన దేశ అస్తిత్వానికి ప్రమాదకరమైన పాసిస్తూ దూరంగానూ పాలనను వ్యతిరేకించిన సామ్రాజ్యవాద బడా కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన ఓడియన్ చేసే దేశ సంపదను దోచి పెట్టే దగా కోరి విధానాలను ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులనే కాకుండా ముఖ్యమంత్రులు భిన్న రాజకీయాలను, ఆలోచన కలిగిన ప్రజాసామిక వాదులను, మేధావులను, ప్రజలను ఎవరిని వదిలిపెట్టకుండా మోడీ ప్రభుత్వం క్రూరమైన నిర్బంధాన్ని ప్రయోగించి ఉపా, ఎన్నయ్య తదితర నిర్బంధ చట్టాలతో జైల్లో పెడుతున్న దుర్మార్గమైన పాలను ఈ పదేళ్ల కాలములో చూసామని అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ దానికి భిన్నంగా లక్షలాది ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం అమ్మకం పెట్టడం ఓడి పాలనలో తీవ్రంగా పెరిగిపోయిందని ఫలితంగా నిరుద్యోగ యువత మోసపోయి గోసపడిందని అన్నారు. ఇన్ని విధాలుగా మోసం చేసిన బీజేపీని పార్లమెంటు ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కర్రే పండరి, ఒగ్గు మల్లయ్య, డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా నాయకురాలు రాచకొండ సీత, చీర బోయిన రాజయ్య, పద్మ సుదర్శన్, బర్మా బాబు, ప్రజా సంఘాల నాయకులు పిన్నపురెడ్డి రాఘవరెడ్డి, తమ్మడి అంజయ్య, చీర బోయిన కొమరయ్య, వంగాల నరసింహారెడ్డి, ఏనుగుల ఎల్లయ్య, ఏనుగుల ఉదయ్, కోమ్మిడి గోపాల్ రెడ్డి, జి పరమేష్, ఉరడి రామచంద్రు, ఓరుగంటి మైసయ్య, కొంగరి సాయిరాం, గడ్డం యాదగిరి, శికిలం వెంకటేష్, కడకంచి రమేష్, కొమ్మిడి శ్రీకాంత్ రెడ్డి, కడకంచి బీరయ్య, కొరుటూరి బాల నరసయ్య, ఏనుగుల భాస్కర్ తదితరులున్నారు.




## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామలను భారీ మెజారిటీతో గెలిపించాలి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



భూదాన్ పోచంపల్లి మే 03 (ప్రజాజ్యోతి): పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ అంతిమ లక్ష్యం అని పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశ్ ముఖి, పిలాయిపల్లి, జూలూరు, కాప్రాయిపల్లి, పెద్దగూడెం, పెద్ద రావులపల్లి, గౌస్ కొండ, శివారెడ్డి గూడెం, ఇంద్రియాల గ్రామాల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పర్యటించి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం ఉంటే మరింత అభివృద్ధి జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాక మల్లేశం యాదవ్ డిసిసి ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి కళ్లెం రాఘవరెడ్డి మల్లారెడ్డి జంగయ్య కాసుల అంజయ్య మక్తాల గోవర్ధన్ తోట శ్రీనివాస్ మచ్చేందర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మొదలైన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ మొదటిరోజు50శాతం పూర్తి



మిర్యాలగూడ, మే 03, ( ప్రజా జ్యోతి ): పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా చేపట్టే పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ శుక్రవారం నుండి ప్రారంభమైనట్లు ఏ ఆర్ ఓ, మిర్యాలగూడ ఆర్డీవో జి శ్రీనివాసరావు తెలిపారు. మిర్యాలగూడ అసెంబ్లీ సెగ్మెంట్ లో భాగంగా పట్టణంలోని కెఎన్ఎమ్ డిగ్రీ కళాశాలలో పోలింగ్ బ్యాలెట్ స్వీకరణ కేంద్రం (ఫెసిలిటేట్ సెంటర్ )ను ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గం తో పాటు ఇతర నియోజకవర్గానికి చెందిన ఉద్యోగులు సైతం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈనెల3వ తారీకు నుండి 8 వ తారీకు వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ స్వీకరిస్తారని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేవారు ఎపిక్ కార్డ్, గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని కోరారు. మొత్తం మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గంలో 726 పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోగా ఎన్నికల విధుల్లో పాల్గొనవలసి ఉండటంతో మొదటి రోజే 50 శాతం 363 పోస్టల్ ఓట్లు పోలైనట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## చల్లూరు లో మృతుని కుటుంబానికి ప్రజా సేవా సమితి 50కిలోల బియ్యం సాయం

రాజాపేట, మే 3 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలంలోని చల్లురు గ్రామం లో గుంటి బాలమ్మ మృతి చెందగా శుక్రవారం రోజున ప్రజా సేవా సమితి అధ్యక్షుడు, మాటూరు శ్రీనివాస్ గౌడ్, సేవ సమితి సభ్యులు, గ్రామా పెద్దలు కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. సేవ సమితి నుండి వారికి 50 కేజీల బియ్యం అందజేశారు, ఈ కార్యక్రమం లో అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామం లో సేవ సమితి కార్యక్రమాలు నిర్వహిస్తూ, గ్రామాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి కోసం సేవ సమితి ముందుంటుందని అందుకోసం తాము గ్రామానికి అన్ని విధాలుగా సేవ చేయుటకు గత 3 సంవత్సరాల కాలం నుండి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు . ఈ కార్యక్రమం లో సేవ సమితి సభ్యులు, మరియు గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రజా సేవా సమితి సేవల పట్ల అన్ని పార్టీల నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.



## శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు

# నోడల్ అధికారులు విధులు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టబద్రుల నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన**




నల్లగొండ మే 03(ప్రజాజ్యోతి): వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నిక కు నియమించబడిన నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులు తూ.చ తప్పకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టబద్రుల నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన ఆదేశించారు. శుక్రవారం రాత్రి ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శాసన మండలి ఉప ఎన్నిక ల నోడల్ అధికారులతో సమావేశం అయ్యారు. పార్లమెంటు ఎన్నికల మాదిరిగానే పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో సైతం నోడల్ అధికారుల ది ముఖ్యపాత్ర అని, ముఖ్యంగా ప్రతినోడల్ అధికారి పార్లమెంటు ఎన్నికల్లో నిర్వహించినట్లుగానే వారి విధులను నిర్వహించాలని అన్నారు. అయితే అధికారులు వారి జిల్లాతో పాటు, 12 జిల్లాలకు సంబంధించిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, నివేదికలు, రిపోర్టులను సైతం అన్ని జిల్లాల సంబంధిత అధికారులతో అనుసంధానం చేసుకొని, సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బందినియామకం, శిక్షణ, బ్యాలెట్ పేపర్ ముద్రణ, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు, హెూం ఓటింగ్, అవసరమైన మెటీరియల్, ఎక్స్పెండిచర్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎం సి ఎం సి తదితర అంశాలపై ఆమె నోడల్ అధికారుల వారీగా సమీక్షించారు.



పార్లమెంట్ ఎన్నికల తో పాటు, ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎవరు ఎండ తీవ్రత వల్ల వడ దెబ్బకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన తాగునీరు, మజ్జిగ వంటివి ఎప్పటికప్పుడు సరఫరా చేయాలని అన్నారు. అవసరమైన సిబ్బందిని ముందుగానే రిజర్వ్ చేసుకోవడంతో పాటు, అవసరమైన సామాగ్రిని సైతం ముందే సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఎం ఎల్ సి ఎన్నికలలో ఇబ్బందులు కలగాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈకార్యక్రమంలో వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టబద్రుల నియోజకవర్గం సహాయ రిటర్నింగ్ అధికారి, ములుగు జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,డి ఎఫ్ ఓ రాజశేఖర్, నోడల్ అధికారులు హాజరయ్యారు.



# దేశం ధర్మం అభివృద్ధి కోసం బిజెపిని గెలిపించాలి

**భువనగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్**

**జనసంద్రంగా పోచంపల్లిలో బిజెపి రోడ్ షో**

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):: దేశం ధర్మం అభివృద్ధి కోసం బిజెపి పార్టీని గెలిపించాలని భువనగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కోరారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో బీజేపీ శ్రేణులు భారీ జనసంద్రంగా భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేవలం బిజెపి పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యంమని కమలం పువ్వుకు ఓటేసి బూర నర్సయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యెన్నం శివకుమార్ సురకంటి రంగారెడ్డి మేకల చొక్కారెడ్డి మండల అధ్యక్షుడు గుండ్ల రాజు యాదవ్ బిజెపి పట్టణ అధ్యక్షులు డబ్బికారు సాహెష్ జిల్లా చేనేత సెల్ కన్వీనర్ గంజి బస్వ లింగం అలే శ్రీనివాస్ యువజన మోర్చా నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇంటి వద్దనుండే ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ సిటిజన్స్

**తాసిల్దార్ హేమమాలిని**



నడిగూడెం , మే 3, ప్రజా జ్యోతి: నడిగూడెం మండల వ్యాప్తంగా భారత ఎలక్షన్ కమిషన్ ఆదేశాల అనుసారం మండల వ్యాప్తంగా 18 మంది సీనియర్ సిటిజన్స్ 85 సంవత్సరాలకు పైబడిన వారిని గుర్తించి పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఇంటి వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకునేలా ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున నడిగూడెం మండల కేంద్రంతోపాటు, చాకిరాల, సిరిపురం, రామాపురం, రత్నవరం గ్రామాలలో 9 మంది ఓటు వేసినట్లు తాసిల్దార్ హేమమాలిని పాత్రికేయులకు తెలిపినారు. శనివారం రోజు కూడా ఈ ప్రక్రియ నడుస్తుందని ఆమె తెలిపారు.

# తాళం వేసిన ఇంట్లో మూడున్నరతులాల బంగారం,20వేల నగదు అపహరించిన దుండగులు

మిర్యాలగూడ, మే 03, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణ శివారులోని రవీందర్ నగర్ లో తాళం వేసిన ఇంట్లో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడి మూడున్నర తులాల బంగారు ఆభరణాలు, 20 వేల రూపాయల నగదు అపహరించుకుని పోయినట్లు రూరల్ ఎస్సై కే నరేష్ తెలిపారు. రవీందర్ నగర్ చెందిన గుంటక అంకయ్య సుతారి మేస్త్రి గా పనిచేస్తుంటాడు, శుక్రవారం తన భార్య తో కలిసి కుమార్తె ఇంటికి వెళ్లి వచ్చేసరికి గుర్తు తెలియని దుండగులు బీరువాతాళాలు పగలగొట్టి ఆభరణాలు నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నల్లగొండ క్లూస్ టీం కి సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని ఆధారాల సేకరించారు.



# ఘనంగా కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు



కోదాడ టౌన్ మే 3 ( ప్రజా జ్యోతి): కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన కంఠమహేశ్వరస్వామి సురమాంబదేవి కల్యాణ మహెూత్స వేడుకులను ఆ కులస్తులు వైభవంగానిర్వహించుకుంటున్నారు. మొదటి రోజైన శుక్రవారం దేవాతమూర్తులకు అభిషేకం, జలబిందెలు, పంచామృత స్నానం. నైవేద్యం వంటి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో మహిళలు, యువతులు జలబిందెలతో నృత్యాలు చేస్తు ఆలయం వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శనివారం స్వామి వారి కల్యాణం. ఆదివారం మోకు ముస్తాదులతో పలు పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంపెట రవిగౌడ్, కులపెద్ద సంపెట రామయ్య, సంపెట ఉపేందర్, సంపెట సీతయ్య, వేముల వీరబాబు, ఎర్రగాని చంద్రావు, పంతంగి సత్యం, బండారు విజయ్, అనంతు, సత్యం గౌడ కుల కులస్తులు ఉన్నారు.

# వేసవి క్రీడా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు సిలివేరు సైదులు**

సంస్థాన్ నారాయణపురం, మే 03, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్ , జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు సిలివేలు సైదులు కోరారు. మే నెల ఒకటి నుంచి 31 వరకు మండల కేంద్రంలో 8 నుంచి 14 సంవత్సరాల వయసు కలిగిన బాలబాలికలకు ఉచితంగా క్రీడలలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు ఉప్పల రవికుమార్, సురపల్లి ప్రతాప్, కట్ట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ పాలనతో ఒరిగిందేమీ లేదు

**దేశమంతా మోది కావాలని కోరుకుంటున్నారు**

**అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించండి**
**బిజెపి నల్గొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి**



దేవరకొండ మే 3( ప్రజా జ్యోతి ) కుటుంబ పాలనతో దేశానికి రాష్ట్రానికి ఒరిగేదేమీ లేదని దేవరకొండ పట్టణం కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న శానంపూడి సైదిరెడ్డి ప్రజల ఉద్దేశించి మాట్లాడారు.. పార్లమెంట్ ఎన్నికల ప్రచార నేపథ్యంలో భాగంగా దేవరకొండలో భారతీయ జనతా పార్టీ రోడ్ షో నిర్వహించారు.. డిండి రోడ్డు నుండి మీనాక్షి హెూటల్ వరకు ర్యాలీ తీసి అనంతరం నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి సైదిరెడ్డి మాట్లాడుతూ కుటుంబ పాలనాలతో వారి కుటుంబాలే బాగుపడుతున్నాయి కానీ ప్రజలకు ఎటువంటి న్యాయం జరగడం లేదని, కుటుంబ పాలన చేసే వారిని ప్రజలు విశ్వసించడం లేదని అన్నారు మోడీ దేశం కోసం పాటుపడుతుంటే ఇతర పార్టీలో దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసేదేమీ లేదని ధ్వజమెత్తారు ప్రపంచమంతా మోడీ వైపు చూస్తుందని మోడీ విశ్వగురు అని వారు కొనియాడారు నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే దేవరకొండ మీదుగా రైలు మార్గం ఏర్పాటు చేస్తానని ప్రాచీన చరిత్ర కలిగిన దేవరకొండ ఖిల్లాని అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు కమలం గుర్తుపై ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు దేశంలో నరేంద్ర మోడీ 400 సీట్లు గెలవబోతున్నాడని జోస్యం చెప్పారు ఈ దేశానికి శ్రీరామరక్ష ఒక నరేంద్ర మోడీ అని హితావు పలికారు.. ఇట్టి కార్యక్రమంలో బూతు కోఆర్డినేటర్ భాస్కర్ ,వెంకన్న, నేతాల వెంకటేష్ జిల్లా నాయకులు,పట్టణ కమిటీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నుండి కాంగ్రెస్‌లో చేరిక

హాలియా,మే3(ప్రజా జ్యోతి) :బిజెపి మండల నాయకులు పాతులోతు దత్తు బిజెపి పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం ఎమ్మెల్యే జయ వీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా జైవీర్ రెడ్డి దత్తుకు కాంగ్రెస్ కండువాగ్రప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగేందర్ నాయక్, సర్దార్ నాయక్,తుల్జా నాయక్, నరేష్ నాయక్,ముని నాయక్, భగవాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ వ్యతిరేక బీజేపీకి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

**కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ రాములు నాయక్**



హాలియా,మే3(ప్రజా జ్యోతి) : రాజ్యాంగ వ్యతిరేక బీజేపీకి పార్లమెంటు ఎన్నికలలో సరైన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అన్నారు. శుక్రవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గిరిజన సంఘాల నాయకులు గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో రాములు నాయక్ మాట్లాడుతూ దేశంలో బీజెపి పార్టీకి 400 సీట్లు ప్రజలు ఇస్తే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు కల్పిస్తున్న రిజర్వేషన్లను రద్దు చేస్తామని బహాటంగా మోడీ చెప్పడం అంటే మనువాదాన్ని అమలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ దేశంలో ఆర్ఎస్ఎస్ బిజెపి పార్టీలు గిరిజన సంస్కృతి సాంప్రదాయాలపై దాడులు చేస్తూ, ఉప కులాల మధ్య ఆహార అలవాట్ల పైన చిచ్చు రేపుతున్నారని ఆరోపించారు.జరగబోయే ఎన్నికలలో బీజెపిని ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గిరిజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సంపూర్ణ మద్దతు గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కొర్ర శంకర్ నాయక్, రమావత్ నాగేందర్ నాయక్, కౌన్సిలర్ ప్రసాద్ నాయక్,రమావత్ నరేష్ నాయక్,సర్దార్ నాయక్, బాలు నాయక్,తుల్జా నాయక్, హనుమంతు నాయక్,రాజు నాయక్,రవి నాయక్,మోతిలాల్, నాగు,భగవాన్,ముని,దత్తు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రఘువీర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి**



హాలియా,మే3(ప్రజా జ్యోతి) : దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని దేశంలో కాంగ్రెస్ వేవ్ కనిపిస్తుందని పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడం ఖాయమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం అనుముల మండల పరిధిలోని హజారి గూడెం నాయుడుపాలెం గ్రామాలలో గడప గడపకు వెళ్ళి ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో భాగంగా జైవీర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి గ్రామాలలో కనిపిస్తుందని అన్నారు. పేదల జీవితాలలో వెలుగును నింపిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.మరోసారి ప్రజలను మోసం చేసేందుకు.. ముందుకొస్తున్న బీఆర్ఎస్ బీజెపి పార్టీలను నమ్మొద్దన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయని చెప్పారు. దేశంలో బీజెపి ప్రజాస్వామ్య వ్యవస్థలను విచ్ఛినంచేసిందని ఆరోపించారు. 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గడప గడపకు వెళ్లి అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి,జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రావుల రాంబాబు యాదవ్,వైస్ ఎంపీపీ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి,చెరుపల్లి ముత్యాలు, వద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,చల్లా మట్టారెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

